## తోపుదుర్తి చందుపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

**- వెంటనే అరెస్టు చేయాలని ఉమా మహేశ్వరనాయుడు డిమాండ్**



ఫిర్యాదు చేసి వస్తున్న టీడీపీ నాయకులు

**కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 27 ప్రభాతవార్త**

రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సోదరుడిపై వెంటనే కేసు నమోదు చేసి చంద్రశేఖర్‌రెడ్డిని అరెస్టు చేయాలని ఆదివారం అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇన్‌చార్జ్ మాదినేని ఉమామహేశ్వరనాయుడు డిమాండ్ చేశారు. రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సోదరుడు చంద్రశేఖర్‌రెడ్డి చంద్రబాబు, లోకేష్‌బాబులపై అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ అనంపతురం జిల్లా కళ్యాణదుర్గం పోలీస్ స్టేషన్‌లో తేదేపా నేతలు ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా తేదేపా ఇన్‌చార్జ్ ఉమా మహ్వేరనాయుడు మాట్లాడుతూ. తోపుదుర్తి చందు చంద్రబాబునాయుడు, లోకేష్ బాబుపై చేసిన వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రమాదం ద్విచక్ర వాహనదారుడికి గాయాలు



**కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 27 ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం పట్టణ శివారులోని దొడగట్ట రోడ్డు నాగలదిన్నె వద్ద బైపాస్ రోడ్డు దాటుతుండగా ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన కారు. ప్రమాదంలో ద్విచక్ర వాహనదారునికి తీవ్ర గాయాలయ్యాయి. కళ్యాణదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బాధితుడు బెలుగుప్ప మండల గొల్లలదొడ్డికి చెందిన భీమసేనగా గుర్తించినట్లు తెలిపారు.

← గాయపడిన ద్విచక్రవాహన దారుడు

## విద్యుత్ వీధి దీపాలను మరమ్మత్తు



**కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 27 ప్రభాతవార్త**

స్థానిక కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని గాంధీ చౌక్, వాల్మీకి సర్కిల్ బళ్లారి రోడ్డు, కోటవీధిలో విద్యుత్ దీపాలు హైమాక్స్ లైట్లను మున్సిపల్ సిబ్బంది ఆదివారం మరమ్మత్తు చేశారు. మున్సిపల్ అధికారులు చర్యలకు పుర ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా కనకదాసు జయంతి వేడుకలు



బెలుగుప్ప చిత్రపటాన్ని ఊరేగిస్తున్న కురుబలు

**బెలుగుప్ప, నవంబర్ 27 ప్రభాతవార్త**

స్థానిక కురబ కులస్తులు 535వ కనకదాసు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకల్లో కనకదాసు చిత్రపటాన్ని ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు నిర్వహించి వచ్చిన భక్తాదులందరికీ అన్నదానం చేసి కురుబలకు ఆయన చరిత్రను తెలియజేశారు. ఈ సందర్భంగా సింగిల్ విండో ప్రెసిడెంట్ మాట్లాడుతూ.. కనకదాసు కర్ణాటక రాష్ట్రంలో జన్మించారని, ఈ జయంతి వేడుకలు కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో నిర్వహిస్తున్నారని తెలిపారు. కనకదాసు చిత్రపటాన్ని పుర వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. మేళ తాళాలతో, కోలాహలంతో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీనివాసులు, స్టోర్ డీలర్ ఉపాధ్యక్షులు కరుణాకర్, ఆర్టిఐ అధ్యక్షులు జయన్న, ఈశ్వరప్ప, అధిక సంఖ్యలో కురబలు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి భూమి పూజ

**గుడిబండ, నవంబర్ 27 ప్రభాతవార్త**



భూమి పూజ చేస్తున్న దృశ్యం

గుడిబండ మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి ఆలయం నిర్మాణానికి స్థానిక సర్పంచు కరుణాకర్‌గౌడ్ భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భక్తులు విరివిగా విరాళాలు అందించి ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచు కరుణాకర్ గౌడ్, గ్రామ పెద్దలు ఎల్కే నరసింహప్ప, గుడ్డదహళ్లి నాగరాజు, రంగప్ప, భోజరాజు, అయ్యప్ప స్వామి, భక్తాదులు పాల్గొన్నారు.

## తేదేపా దళిత కార్యవర్గ సమావేశాన్ని విజయవంతం చేయండి



మంజునాథ్

**గుడిబండ, నవంబర్ 27 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లాకేంద్రంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో జరిగే తెలుగు దేశం పార్టీ ఎస్సీ సెల్ కార్యవర్గ సమావేశాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్ కరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సోమవారం ఉదయం 9 గంటలకు జరిగే కార్యవర్గ సమావేశానికి తెలుగు దేశం పార్టీ రాష్ట్ర పర్లమెంట్, నియోజకవర్గ, మండల పట్టణ కమిటీ సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## దొంగలించిన ద్విచక్రవాహనంను గుర్తించిన ప్రజలు



**బ్రహ్మసముద్రం నవంబర్ 27 ప్రభాతవార్త,**

మండలంలోని పాలవెంకటాపురం గ్రామంలో రెండు రోజుల క్రితం రెండు రైతుల వ్యవసాయ తోటలో ద్విచక్రవాహనాలు చోరికి గురికావడంతో పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేసినా వారు పట్టించుకోకపోవడంతో రైతులే వెతుకగా నంజాపురం గ్రామంలో ఒకవ్యవసాయ క్షేత్రంలోని ముళ్ళ పొదల్లో ద్విచక్ర వాహనాలు గుర్తించారు. పోలీసులకు సమాచారం అందించినా ప్రయోజనం లేకపోవ డంపై రైతులు అసంతృప్తి వ్యక్తపరుస్తున్నారు దీనికి తోడు పోలీస్‌స్టేషన్‌లో ప్రజల సమస్యలు తీర్చడానికి సిబ్బంది కొరతతో ప్రజలకు న్యాయంచేయలేక పోతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి ఇప్పటికైనా జిల్లాస్థాయి అధికారులు ప్రభుత్వం దృష్టిసారించి ప్రజలకు న్యాయం సకాలంలో అందేలా చూస్తారా వేచిచూడాలి.

## 30న ఉండబండ వీరభద్రస్వామి హుండీ లెక్కింపు

**ఉరవకొండ, నవంబర్ 27 ప్రభాతవార్త**

విడపనకల్లు మండలంలోని పాల్తూరు గ్రామంలోగల వీరభద్రస్వామి ఆలయ హుండీ లెక్కింపు ఈనెల 30వ తేదీన బుధవారం ఉదయం 10 గంటలకు దేవాదాయశాఖ అధికారుల సమక్షంలో జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు ఆదివారం తెలిపారు. హుండీ లెక్కింపులో పాల్గొనే భక్తులు సాంప్రదాయ దుస్తులైన తెల్ల పంచె, కండువా మాత్రమే ధరించాలని సూచించారు.

## ఫ్యాక్షనిస్టు పాలనలో ప్రజాస్వామ్యానికి ముప్పు

**-మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు**



రోడ్డుపై నిరసన ఆందోళన చేస్తున్న మాజీ మంత్రి టిడిపి నాయకులు

**రాయదుర్గం, నవంబర్ 27 ప్రభాతవార్త**

నియంత జగన్‌మోహరెడ్డి పాలనతో ప్రజాస్వామ్యానికి అడుగడుగునా అవమానాలు.. అవరోధాలు ఎదురవుతున్నాయని మాజీ మంత్రి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు మండి పడ్డారు. ఆదివారం ఉదయం తనను అడ్డుకున్న పోలీసుల తీరును ఖండిస్తూ టిడిపి నాయకులతో కలిసి రాయదుర్గం పట్టణంలోని కనేకల్లు రోడ్డులో భైఠాయించారు. అనంతరం అక్కడే విలేకర్తతో మాట్లాడారు. ఇటీవల రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సోదరుడు చంద్రశేఖర్‌రెడ్డి తెలుగుదేశం పార్టీ కార్యకర్త జగ్గు ప్రశించినందుకు అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేయడం ఏంటని నిలదీశారు. స్వయంగా ఎసై ముందే వైసీపీ నాయకులు టిడిపి కార్యకర్తలపై దాడులు చేయడం హేయమైన చర్య అన్నారు. తక్షణమే చెనే న్కొత్తపల్లి ఎస్ఐ, సిఐలను సస్పెండ్ చేసి, తోపదుర్తి చంద్రశేఖర్‌రెడ్డిని అరెస్టు చేయాలని కాలవ డిమాండ్ చేశారు. అధికారం కోల్పోయిన తరువాత నీవు ఎక్కడా తిరుగలేవు ఖబర్ధార్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను కాలువ శ్రీనివాసులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్లు కురుబ హనుమంతు, హనుమంతరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పోరాళ్ల పురుషక్షత్తం, మాజీ చేనేత డైరెక్టర్ టంకశాల హనుమంతు, జిల్లా ఎస్సీ సెల ఉపాధ్యక్షుడు మల్లి, జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షు డు జమీల్‌ఖాన్, ఉస్మాన్, గపూర్ ప్రధాన కార్యదర్శి ఇనాయత్, నాయకులు తిప్పేస్వామి, కొండాపురం శ్రీనివాసులు, శ్రీరాములు, డబ్బిడి తిప్పేస్వామి, సిమెంట్ శీనా, పైతోట అంజి తెలుగుయువత రమేష్ అశోక్, సత్తి తదితరులు పాల్గొన్నారు.

## సంస్థ ఉత్తర్వులు మేరకు బయట డిజల్ కొనుగోలు చేసాం

**- డిపో మేనేజర్ సురేష్ కుమార్**



సురేష్ కుమార్

**రాయదుర్గం నవంబర్ 27 ప్రభాతవార్త**

రాయదుర్గం డిపో నందు డిజిల్ వినియోగం నిమిత్తం సంస్థ ఉత్తర్వుల మేరకు ఆయా కంపెనీల వద్ద బల్క్‌గా కొనుగోలు చేయడం జరిగిందని రాయదుర్గం ఆర్టీసి డిపో మేనేజర్ సురేష్ కుమార్ పేర్కొన్నారు. 2022 లో డిజల్ ధరలు అధికంగా పెరగడం వల్ల బయట ఉన్న రిటైల్ అవుట్ లెట్ ల వద్ద తక్కువ ధరకు లభిస్తుండటంతో అక్కడ కొనుగోలు చేయవలసిందిగా ఆర్టీసి సంస్థ ఆదేశాలు జారీ చేయడంమైనది. అందుబాటులో ఉన్న డీజల్ ఆయిల్ సరఫరా చేయువారి వద్ద నుంచి కొనుగోలు చేయటకు గాను డిపో స్థాయిలో డిపో మేనేజర్ ఆధ్వర్యంలో గ్యారేజ్ అకౌంట్స్ సెక్యూరిటి ఇంచార్జ్‌లతో డిపో కమిటిగా ఏర్పడి రిటైల్ అవుట్ల వారి వద్ద నుంచి కొటేషన్స్ వ్రాత పూర్వకంగా తీసుకుని వారిలో అతి తక్కువ ధరకు సరఫరా చేయుటకు ముందుకు వచ్చిన వారి వద్ద నుంచి డీలర్ వద్ద నుంచి డిపోకి తీసుకుని నాణ్యత పరీక్షలు చేసిన తరువాత డీజల్ ఆయిల్‌ను గ్రౌండ్ ట్యాంక్ నందు నింపడం జరుగుతుందని ఇందులో ఎటువంటి అవకతవకలకు ఆస్కారం లేదని పేర్కొన్నారు.

## రెండో పంటకు నీరు ఇవ్వాలని జల వనరుల శాఖ మంత్రి మాజీ మంత్రి లేఖ



మాజీ మంత్రి కాలవ

**రాయదుర్గంటౌన్, నవంబర్ 27 ప్రభాతవార్త**

అనంత జిల్లాకు ఏకైక జీవనాధారమైన తుంగభద్ర ఎగువ కాలువ ఆయకట్టు రైతులకు రెండవ పంటకు నీరు ఇవ్వాలని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు కు మాజీ మంత్రి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు కాలవ శ్రీనివాసులు లేఖ రాసి ఈ మెయిల్ ద్వారా పంపించినట్లు ప్రకటనలో పేర్కొన్నారు. ఈసారి హెచ్ఎల్‌సి కి కావాల్సినంత కోటా నీరు అందుబాటులో ఉంది. టీబీ డ్యాం వద్ద ఇటీవల నీటి పారుదల సలహా సమితి సమావేశంలో హెచ్ఎల్‌సి ఆయకట్టులో రెండు పంటలకు నీరిచ్చే విషయం చర్చకు రాకపోవడం దుదృష్టకరమం నీటి పారుదల అధికారులు అధికార పార్టీ ప్రజా ప్రజా ప్రతినిధులు ఈ అంశంపై కనీస ఆలోచన చేయకపోవడం అత్యంత బాధ్యత రాహ్యితం. ఈ విషయంపై రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి పట్టించుకోవకపోవడం బాధకరమన్నారు.. అక్రమార్జనలో మునిగితేలుతూ రైతుల బాగోగులను పట్టించుకునే తీరిక లేదని విమర్శిస్తూ లేఖలో పేర్కొన్నారు. హెచ్ఎల్‌సి వాటాలో కావాల్సిన నీరు అందుబాటులో ఉండడమే కాకుండా టిబి డ్యాంలో ఇప్పటికి 94 టిఎంసీల నీరు నిలువ ఉంది. డిసెంబర్ నుంచి ఏప్రిల్ ఆఖరి దాకా ఆకట్టుకు నీరు అందించడం కష్ట సాధ్యమేమి కాదన్నారు. అనంతపురం జిల్లా రైతులను దృష్టిలో పెట్టుకుని రెండు పంటలకు నీరందించే ఏర్పాట్లు చేయాలని ఈ విషయంపై సానుకూలంగా స్పందిస్తారని ఆశిస్తున్నామని మంత్రికి మాజీ మంత్రికి లేఖరాసి పంపించినట్లు పేర్కొన్నారు.

## చిరంజీవిగా వెలగాలని దీవెనలు

**-వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు ఎన్. బండి కిష్టప్ప**

**రాయదుర్గంటౌన్, నవంబర్ 27 ప్రభాతవార్త**



వినయ్‌ను ఆశీర్వదిస్తున్న బండి కిష్టప్ప

చిరంజీవిగా జీవిస్తూ ఉన్నత శిఖరాలు అందుకునేలా ఆ భగవంతుడు నిన్ను ఆశీర్వదించి బంగారు భవిష్యత్తునిచ్చి నిండు నూరేళ్లు ప్రసాధించాలని చిన్నారి విన్‌య్‌ను రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకులు బంది కిష్టప్ప, ఉపాధ్యక్షుడు మలకన్నతో కలిసి చిన్నారిని దీవించారు. ఆదివారం రాయదుర్గం పట్టణ సమీపంలోని మల్లాపురం లేఅవుట్లో నివసిస్తున్న నరసింహప్ప నాయకుల హనుమంతప్ప శిల్ప దంపతుల కుమారుడు చిన్నారి వినయ్ కేశ ఖండన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయన వెంట మిత్రులు సూర్య జాన్సన్, రఘునాయక్, గురుమాల్, శ్రీనివాసులు నాగరాజు, వడ్డే వెంకటేసులు, వాల్మీకి సంక్షేమ సేవా సమితి ప్రధాన సలహాదారులు తలారి మల్లయ్య యువనే హరీష్‌కుమార్, ఆ సమితి సభ్యులు సిద్ద లింగప్ప గంగాధర్, ఓబన్న, తిప్పేస్వామి రైస్ తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య పరిష్కరించండి : జనసేన

**విడపనకల్లు, నవంబర్ 27 ప్రభాతవార్త**




వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

వ ం డ ల ం లో ని హావళిగి గ్రామంలో గత వారం రోజులకు ఒకసారి మాత్రమే తాగునీరు సరఫరా అవుతోందని దీంతో తాము ఇబ్బందులు పడుతున్నారని తాగునీటి సమస్య పరిష్కరించాలని జనసేన పార్టీ ఆధ్వర్యంలో పంచాయతీ సెక్రటరీక వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. రెండు రోజులకు ఒకమారు నీరు వచ్చేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. తాగునీటి సమస్య పరిష్కారం చేయకపోతే ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం ఇన్‌చార్జ్ గౌతమ్‌కుమార్, ఉరవకొండ, వజ్రకరూరు మండలాల అధ్యక్షులు చంద్ర, కేశవ, విడపనకల్లు మండల కన్వీనర్ గోపాల్, ఉపాధ్యక్షులు నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## కోతకు గురైన హెచ్‌ఎల్‌సీ కాలువ గట్లు..!

**-మరో పెద్ద వర్షం కురిస్తే కాలువ తెగిపోయే అవకాశం**



హెచ్‌ఎల్‌సీ కాలువ గట్లకు కోతకు గురైన దృశ్యాలు

**ఉరవకొండ, నవంబర్ 27 ప్రభాతవార్త**

గత అక్టోబర్ నెలలో ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు మండల పరిధిలోని నింబగల్లు గ్రామంవద్దగల హెచ్‌ఎల్‌సీ ప్రధాన కాలువగట్లు పలుచోట్ల కోతకు గురయ్యాయి. పొలాల్లోంచి పారిన వంక నీరు కాలువ గట్లను భారీగా కోతకు గురిచేయడంతో మరో రెండు మూడు పెద్ద వర్షాలు వస్తే కాలువ తెగిపోయే అవకాశాలు లేకపోలేదని తెలుస్తోంది. ముఖ్యంగా సీపీడబ్ల్యూ స్కీమ్‌కు చెందిన పంప్‌హౌస్ సమీపంలో కాలువ భారీగా కోతకు గురైంది. వందల కోట్ల రూపాయలతో కాలువ ఆధునికీకరణ పనులు జరిగినా కాలువకు ఇరువైపులా ఎక్కడా లైనింగ్ పనులు జరుగని కారణంగా కాలువ బలహీనంగా ఉన్నట్లు స్పష్టమవుతోంది. కాలువ గట్లు కోతకు గురవుతుండటంతో కాలువ ఎక్కడ తెగిపోతుందోనని రైతులు భయాందోళనలకు గురవుతున్నారు. హెచ్‌ఎల్‌సీ అధికారులు తక్షణం స్పందించి మరమ్మతు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## సమావేశానికి తరలివెళ్లిన కురుబసోదరులు



ర్యాలీగా వెలుతున్న కురబ సోదరులు

**విడపనకల్లు, నవంబర్ 27 ప్రభాతవార్త**

సత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తిలో జరుగు కురుబ ఐక్యత సమావేశానికి గోరంట్ల మండలంలోని వివిధ గ్రామాల కురుబసోదరులు రాజకీయాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా కురుబల ఐక్యత చాటాలనే ఉద్దేశ్యంతో పుట్టపర్తిలో జరిగే భారీ బహిరంగసభకు అత్యధిక సంఖ్యలో తరలివెళ్లారు. గోరంట్ల పట్టణంలోని రాజేష్ పెట్రోల్‌పంపు వద్ద నుండి భారీ సంఖ్యలో కురుబలు సుమోలు, మోటర్‌సైకిళ్లలో ర్యాలీగా వెళ్లారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, మల్లికార్జున, దేవానంద, లక్ష్మినారాయణ, క్రిష్టప్ప, వెంకటేష్, శ్రీనివాసులు, బాలకృష్ణ, మండలంలోని పాలసముద్రం, గుమ్మయ్యగారిపల్లి, జక్కసముద్రం, పెరుమాళ్లపల్లి, ఎర్రయ్యగారిపల్లి, కమ్మవారిపల్లి, తదితర గ్రామాల నుండి కురుబలు పాల్గొన్నారు.

## విద్యార్థినిలను పేడకు పంపించిన ఉపాధ్యాయులు



పేడ తీసుకెళుతున్న విద్యార్థిని

**విడపనకల్లు, నవంబర్ 27 ప్రభాతవార్త**

మండలంలోని పాల్తూరు గ్రామంలో సుంకులమ్మ దేవాలయం సమీపంలో వున్న ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల చేత ఉపాధ్యాయులు పనులు చేయిస్తున్నట్లు మీడియా కంటికి పడ్డారు. విలేకరులు ఫోటో తీస్తుండగా పేడ గంపలు అక్కడే వదిలి ఇద్దరు విద్యార్థినిలు పారిపోయారు. గాజుల మల్లపురం వెళ్లే రహదారిలో పిల్లలకు బకెట్లు, గంపలు ఇచ్చి పేడ వేసుకుని రమ్మని ఉపాధ్యాయులు పంపడంతో గాజుల మల్లాపురం రోడ్డు సమీపంలోని కంప చెట్లలోకి వెళ్లి విద్యార్థులు పేడను తెస్తున్నారు. విద్యార్థుల చేత పనులు చేయించకూడదని నిబంధనలు వున్నప్పటికి వాటిలో తుంగలో తొక్కి విద్యార్థులతో పనులు చేయిస్తున్నారు. అలాగే ఉపాధ్యాయులు భోజనం తీసుకెళ్లే క్యారియర్లు సైతం విద్యార్థుల చేత శుభ్రం చేయిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఇలాంటి ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా వుంది.

## ఇన్‌చార్జ్ ఎంపిపిని కలిసిన అంగన్‌వాడి సిబ్బంది

**విడపనకల్లు, నవంబర్ 27 ప్రభాతవార్త**



ఇన్‌చార్జ్ ఎంపిపిని సన్మానిస్తున్న దృశ్యం

మండలంలోని గడేకల్లు, ఎన్.తిమ్మాపురం గ్రామాలకు చెందిన అంగన్‌వాడి కార్యకర్తలు విడపనకల్లు ఇన్‌చార్జ్ ఎంపిపి కరణం పుష్పావతి ఎన్నికైనందుకు ఆమెను కలిసి శాలువా కప్పి పూలమాలలతో సత్కరించి సన్మానించారు. అనంతరం అంగన్‌వాడి సెంటర్లకు సంబంధించి పలు సమస్యలను ఇన్‌చార్జ్ ఎంపిపి దృష్టికి తీసుకొచ్చారు. ఇన్‌చార్జ్ ఎంపిపి మాట్లాడుతూ అంగన్‌వాడి కేంద్రాల సమస్యలను పరిష్కరిస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి కళ్యాణదుర్గంలో పర్యటన

**కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 27 ప్రభాతవార్త**

భారతీయ జనతాపార్టీ కళ్యాణదుర్గం అసెంబ్లీ ముఖ్య నాయకులసమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి బిజెపి జిల్లా అధ్యక్షులు నందిరెడ్డి శ్రీనివాసులు, రాష్ట్ర కార్యదర్శి కనంపల్లి చిరంజీవిరెడ్డి, పశ్చిమ రాయలసీమ భారతీయ జనతాపార్టీ ప్రతిపాదిత ఎమ్మెల్సీ అభ్యర్థి నగరూరు రాఘవేంద్ర (కర్నూలు), రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జ్ నరసింగారావు(బ్రహ్మం), ఎమ్మెల్సీ ఎన్నికల అనంతపురం జిల్లా ఇన్‌చార్జ్ జిఎన్ఎస్ లలిత్‌కుమార్ పాల్గొని మార్గదర్శనం చేశారు. కావున ఈ సమావేశానికి కళ్యాణదుర్గం అసెంబ్లీలో బిజెపి శక్తి కేంద్రాల ఇన్‌చార్జ్‌లు, ఆపై బాధ్యతలు కలిగిన ముఖ్య నాయకులు హాజరయ్యారు.

## నూతన పిసిసి అధ్యక్షులకి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ అభిమానులు

**బొమ్మనహాళ్, నవంబర్ 27 ప్రభాతవార్త**

మండల పరిధిలోని కొత్తూరు ఉద్దేహాళ్, గోనేహాల్, మైలాపురం గ్రామాలలో కాంగ్రెస్ అభిమానులు మాట్లాడుతూ.. నూతనంగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా గిడుగు రుద్ర రాజును ఏఐసిసి ఆదేశాల మేరకు ఇవ్వడం జరిగిందని, అందుకు మండల కా ంగ్రెస్ అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ అభిమానులు అందరూ ఏకం కావాలని బిజెపికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి అత్యధిక ఎంపి స్థానాలు గెలిచేలా కృషి చేయాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా కేంద్రంలో మాత్రం రైతుల శ్రేయస్సు కోరే కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో ఉండాలన్నారు. భారత భవిష్యత్తు కాపాడుకోవాలంటే కాంగ్రెస్ పార్టీ తప్పనిసరి అని వారు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం బొమ్మనహాళ్ మండలంలో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు దర లేక రసాయనిక ఎరువులు, క్రిమి సంహారక మందుల, పెట్రోల్ డీజిల్, వంట గ్యాస్‌ధరలు దినదినంగా సామాన్య ప్రజలకు భారంగా మారాయని, ఇలాంటి కష్టాలు తీరాలంటే కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకిరావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజులను కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూర్‌మహ్మద్, బాషా, అల్తాఫ్ హుస్సేన్, ముసద్దెకు హుస్సేన్, నూర్‌బాషా, రహంతుల్లా, సత్తార్‌బాషా, దేవిడ్, హుస్సేన్, ఇనాయత్, వసీం, బాబు, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పలు గ్రామాల్లో గడపగడపకు

**పరిగి, నవంబర్ 27 ప్రభాతవార్త**

మండలంలోని ముళ్లమోతుకపల్లి, శ్రీరంగరాజుపల్లి, పాపిరెడ్డిపల్లి గ్రామాల్లో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మాజీమంత్రి, పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ పాల్గొననున్నారని వైకాపా మండల కన్వీనర్ నరసింహామూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని ఆయన కోరారు.

## చర్చి అభివృద్ధికి నిధులు మంజూరు చేయిస్తా..!

**- చర్చి కమిటీకు హామీ ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి**



మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డిను కలిసిన సీఎస్ఐ చర్చి ప్రతినిధులు

**ఉరవకొండ, నవంబర్ 27 ప్రభాతవార్త**

ఉరవకొండలోనే పెద్దదైన సీఎస్ఐ చర్చి అభివృద్ధికి నిధులు మంజూరు చేయిస్తానని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి భరోసా ఇచ్చారు. సీఎస్ఐ చర్చి కమిటీ, ప్రతినిధులు ఆదివారం మండల పరిధిలోని వెలిగొండ గ్రామంలో గడప గడప కార్యక్రమంలోవున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డిను కలిసి నిధుల విడుదలకు విన్నవించిన క్రమంలో ఆయన స్పందించారు. చర్చిలో అభివృద్ధి పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయని గత ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు చెప్పి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని చర్చి ప్రతినిధులు మాజీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. పనులు పూర్తికు 50 లక్షల రూపాయలు నిధులు అవసరమవుతాయన్నారు. దీంతో వై.విశ్వేశ్వరరెడ్డి స్పందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చర్చిల అభివృద్ధికి 175 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని ఒక్కొక్క నియోజకవర్గానికి కోటి రూపాయలు అందనుందని వారికి వివరించారు. చర్చి ఫాస్టర్ ప్రమీలా జోసఫ్, ప్రతినిధులు ఎం.ఎన్.షాహీన్, సాకే భాస్కర్, యం.భాస్కర్ బాబు, లాలుప్రసాద్, ఏ.సి.ఎర్రిస్వామి, దావీదు, వంశీ, కిశోరి, రాజా, నికోలస్, రవి, రాజేశ్వరి, సుజాత, సంధ్యలు మాజీ ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**-వందలాదిగా తరలివచ్చిన పట్టణ, గ్రామీణ ప్రాంత రోగులు**





కంటిచూపు సమస్యగల వారికి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

**ఉరవకొండ, నవంబర్ 27 ప్రభాతవార్త**

ఉరవకొండ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక లయన్స్‌క్లబ్ స్టడీ, యోగ కేంద్రంలో ఆదివార ం కర్నూల్‌కు చెందిన శ్రీ చక్ర హాస్పిటల్ వారి సౌజన్యంతో జరిగిన ఉచిత కంటి, కీళ్లు, ఎముకల వైద్య శిబిరాలకు విశేష స్పందన కనిపించింది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుండి వందలాదిగా రోగులు తరలిరాగా వైద్యులు డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ షాషావలి బృందాలు రోగులను పరీక్షించాయి. ఈ సందర్భంగా ఉచితంగా మందులు పంపిణీ చేయడంతోపాటు ఆపరేషన్లు అవసరమైన 80 మంది కంటి సంబంధ రోగులకు ప్రత్యేక వాహనంలో కర్నూల్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో శిబిరాల స్పాన్సర్స్ లయన్స్‌క్లబ్ ఉపాధ్యక్షులు చందా కేశన్న, రీజియన్ ఛైర్మెన్ కొమ్మసాని బాలచంద్ర, క్లబ్ అధ్యక్షుడు సప్తగిరి మల్లికార్జున, కార్యదర్శి బి.లక్ష్మినారాయణ, కోశధికారి టెక్కే నజీర్‌సాబ్, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ టి.గణేష్‌బాబు, ప్రతినిధులు యం.సి.నాగభూషణ, రెడ్డిమాసి సత్యనారాయణ, పి.జి.ఎస్.నూర్‌మహమ్మద్, యేళ్ల ప్రభాకర్‌నాయుడు, సి.నాగేశ్వరరావు, యం.సి.జయకృష్ణ, గంగాధర్, ప్యాపిలి జయన్న, శ్రీరాములు, జాబీర్, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా భక్త కనకదాసు జయంతి

**ఉరవకొండ, నవంబర్ 27 ప్రభాతవార్త**



భక్త కనకదాసు చిత్రపటం ఊరేగిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని పెద్ద కౌకుంట్ల గ్రామంలో ఆదివారం ప్రముఖ వాగ్గేయకారుడు, కురుబల ఆరాధ్యదైవం భక్త కనకదాసు జయంతి వేడుకలు వైభవంగా జరిగాయి. ప్రత్యేకంగా ముస్తాబు చేసిన ట్రాక్టర్‌లో భక్త కనకదాసు చిత్రపటం ఉంచి పూజలు నిర్వహించిన అనంతరం కుల గురువు భీమలింగ వెంటరాగా డప్పు వాయిద్యాల నడుమ రంగులు చల్లుకొంటూ గ్రామంలో భారీ ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కురుబ సంఘం జిల్లా అధ్యక్షుడు రాజహంస శ్రీనివాసులు, స్థానిక ఎంపీటీసీ శ్రీనివాసులు, నాయకులు మహేష్ పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యేశ్వరునికి అష్టోత్తర జలాభిషేకం

**ఉరవకొండ, నవంబర్ 27 ప్రభావతార్త**



పచ్చి టెంకాయల జలంతో అభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం

పట్టణంలోని స్థానిక సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న స్వామివారి షష్టి ఉత్సవాల్లో భాగంగా శ్రీ శుభకృత్‌నామ సంవత్సరం మార్గశిర శుద్ధ చవితి ఆదివారం స్వామివారి మూలవిరాట్‌కు అష్టోత్తర 108 పచ్చి టెంకాయల జలములతో అభిషేకం నిర్వహించారు. అనంతరం సుదర్శన, లక్ష్మినారాయణ హోమాలు, సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం వైభవంగా నిర్వహించి మహా మంగళహారతి కార్యక్రమాలు జరిపారు. ఆయా పూజా కార్యక్రమాలు ఆలయ కార్యనిర్వహణ అధికారి అంగదాల క్రిష్ణయ్య పర్యవేక్షణలో ఆలయ ధర్మకర్ల మండలి నూతన ఛైర్మెన్ యం.సి.కరిబసప్ప, ఆలయ అర్చకులు వి.పి.దివాకర శర్మ, వి.పి.నాగరాజు శర్మ, పి.శివకుమారశర్మ ఆధ్వర్యంలో జరుగగా వందలాది మంది భక్తులు పూజల్లో పాల్గొన్నారు.

## అర్ధరాత్రి అక్రమంగా తరలిస్తున్న 152 క్వింటాళ్లు పిడిఎస్ బియ్యం పట్టివేత

**- ఒక ఐచర్, నెంబర్ లేమిగా ఒక బొలేరో, ఒక ఆటో వాహనాలు సీజ్ - ముద్దాయిలైన నలుగురు డ్రైవర్లు అరెస్ట్**

**గుంతకల్లు, నవంబర్ 27 ప్రభాతవార్త**

గుంతకల్లు పట్టణంలోని దోనిముక్కల రోడ్డు గుంతకల్లు - గుత్తి 67వ జాతీయ రహదారి నూతన హైవే రోడ్డు మార్గంలో అక్రమంగా తరలిస్తున్న మూడు వాహనాలలో 152 క్వింటాళ్లు పిడిఎస్ బియ్యంను శనివారం అర్ధరాత్రి ఆదివారం దాదాపు 1గంట సమయంలో అనంతపురము ప్రాంతీయ నిఘా కేంద్ర కార్యాలయం అధికారులు పట్టుకున్నారు. ఆదివారం రూరల్ పోలీస్‌స్టేషన్ వద్ద వారు పంచనామా చేస్తూ స్థానిక రెవెన్యూ అధికారులకు అప్పగిస్తూ నిందితులుగా నలుగురు డ్రైవర్లను అదుపులోకి తీసుకుని ఒక ఐచర్, ఒక బొలేరో, ఒక ఆటో వాహనాలను సీజ్ చేస్తూ కేసులు నమోదు చేసినట్లు స్థానిక తహశీల్దార్ బి.రాము తెలిపారు. పంచనామాలో తెలిపిన వివరాల మేరకు... గుంతకల్లు మండల, పట్టణ ప్రాంతాలలో రూ.10లకు కేజీ ప్రకారం కొనుగోలు చేసుకుని వాటిని కర్నాటక రాష్ట్రంలోని తుముకూరు ప్రాంతంకు అక్రమంగా తరలించు సమయంలో పక్కా సమాచారంతో జిల్లా అధికారులు పక్కా ప్రణాళికల వ్యూహంతో కాపుకాస్తూ పట్టుకున్నట్లు సమాచారం, వారి దాడిలో భాగంగా మూడు వాహనాలలో భాగంగా 304 సంచులలో పిడిఎస్ బియ్యం తూకాల నిర్వహణతో 152 క్వింటాళ్లుగా గుర్తించామన్నారు. సదరు బియ్యం తరలింపులో ధర్మవరం చెందిన శ్రీరాములునాయక్ వ్యక్తి ఐచర్ వాహనంతో పాటు ఒక నెంబర్ ప్లేట్ లేమిగా బొలేరో వాహనంతో పాటు ఒక ఆటో వాహనాలను సీజ్ చేస్తూ ఆయా వాహనాల డ్రైవర్లు, క్లీనర్లు నలుగురు వ్యక్తులు ఆర్,కిరణ్, బోయ ఓబులేసు, కె.చంద్రశేఖర్, ఆటో డ్రైవర్ సి.నరసింహులులను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. స్థానిక పాతగుంతకల్లు ప్రాంతానికి చెందిన శివ అనే వ్యక్తి ద్వారా బియ్యం సేకరణ జరుగుతున్నట్లు తెలిసిందన్నారు.

05ATP16_05ATP16.qxd 28-11-2022 AM 12:22 Page 1



# విందుకు హాజరైన తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి

యల్లనూరు, నవంబర్ 27 ప్రభాతవార్త
మండలంలోని చిలమకూరు గ్రామంలో యల్లమ్మతల్లి ఆలయం వద్ద యల్లనూరుకు చెందిన పేర్ల నాగేశ్వర్‌రెడ్డి ఆదివా రం ఏర్పాటు చేసిన విందుకు తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే యల్లమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు కిరణ్‌కుమార్, కల్లూరు సూరి, ఉమామహేశ్వర్‌రెడ్డి, చంద్రారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, అశ్వర్థరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి


విందుకు హాజరైన ఎమ్మెల్యే

## ఏరిస్ కంపెనీ ఆధ్వర్యంలో అయ్యప్పస్వాములకు అన్నదానం


అయ్యప్ప స్వాములకు అన్నదానం చేస్తున్న దృశ్యం

ముదిగుబ్బ, నవంబర్ 27 ప్రభాతవార్త
మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో ఏరిస్ కంపెనీ ఆధ్వర్యంలో ఆదివారం దాదాపు 200 మంది అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏన్నో ఏళ్లుగా రైతులకు సేవలు అందిస్తున్న సందర్భంగా తమ సంస్థ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. అదేవిధంగా ప్రతి ఏడాది ఈ అన్నదాన కార్యక్రమాన్ని చేపడతామని ఆలయ ధర్మకర్త సింగారెడ్డికి వారు హామి ఇచ్చారు.

## అనారోగ్యంతో వ్యక్తి మృతి

అమడగూరు,
నవంబర్ 27 ప్రభాతవార్త
మండలంలోని చీకిరేవులపల్లి గ్రామానికి చెందిన పీట్ల శ్రీనివాసులు అలియాస్ టైలర్ శీనా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం తెల్లవారు జామున మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. మృతునికి ఇద్దరు కుమారులు వున్నారు. మృతుడు శ్రీనివాసులు


మృతి చెందిన టైలర్ శీనా

వైసిపి పార్టీ అంటే ఎనలేని ప్రేమని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వీరాభిమానిగా గుర్తింపు తెచ్చుకున్నాడన్నారు. గతంలో ప్రతిపక్షపార్టీలో కూడా చీకిరేవులపల్లి సర్పం చుగా గట్టిగా పోటీ ఇచ్చి స్వల్ప ఓట్ల మెజార్టీతో ఓటమి పాలయ్యాడన్నారు. ఆయన మృతి పార్టీకి తీరనిలో టని పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు పేర్కొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు పాత బాలాజీ విద్యార్థినులు


నల్లమాడ,
నవంబర్ 27 ప్రభాతవార్త,
మండలంలో పాత బాలాజీ పాఠశాలలో పదవతరగతి విద్యార్థిని హరిత, తొమ్మిదవ తరగతి విద్యార్థిని నందినిలు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ పోలే వెంకటరెడ్డి, స్వర్ణల తలు తెలిపారు. స్కూల్ గేమ్స్‌లో భాగంగా శనివారం అనంతపురంలో జరిగిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీలలో హరిత, నందిని ఉత్తమ ప్రతిభ కనబ ర్చడంతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు వెంకటరెడ్డి తెలిపారు. విద్యార్థినులకు శిక్షణ ఇచ్చిన పీఈటి హానీఫ్, విద్యార్థినులకు పాఠ శాల కరస్పాండెంట్, ఉపాధ్యా యులు అభినందించారు.


రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన హరిత, నందిని

# బోగస్ ఓట్ల పర్వంలో బడ్జెట్ ప్రైవేట్ స్కూళ్లను, డిఇఒలను తప్పుదారి పట్టించారా ?

### - బలిపశువులను చేస్తున్నారా ? - పశ్చిమ రాయలసీమ టీచర్ ఎంఎల్‌సి అభ్యర్థి డాక్టర్ చామల అనిల్‌వెంకటప్రసాద్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 27 ప్రభాతవార్త
బోగస్ ఓట్ల పర్వంలో బడ్జెట్ ప్రైవేట్ స్కూళ్లను, డిఇఒలను తప్పుదారి పట్టిస్తున్నారని పశ్చిమ రాయలసీమ టీచర్ ఎంఎల్‌సి అభ్యర్థి డాక్టర్ చామల అనిల్‌వెం కటప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. 2023లో జరగబోయే పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా కొందరు అభ్యర్థులు బోగస్ ఓట్ల పర్వానికి తెర లేపారన్నారు. నిబంధనల ప్రకారం ఓటు నమోదు ప్రక్రియ నాటికి ఏదైనా ఉన్నత పాఠశాలలు అంతకుపైన విద్యావ్యవస్థల్లో గత ఆరు సంవత్సరాలలో కనీసం మూడు సంవత్సరాల బోధనానుభవం కలిగిన వారికి ఓటు అర్హత వుంటుందన్నారు. ముందు జరిగిన అన్ని ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల్లో, ఓటు అర్హతను నిర్ధారించేందుకు పాఠశాలలు ఇచ్చే సర్వీసు సర్టిఫికెట్‌తో పాటు పిఎఫ్ అకౌంట్‌ను ప్రణాళికంగా తీసుకునేవారు. అర్హత కలిగి వుండి పిఎఫ్ అకౌంట్ లేని ప్రైవేటు ఉపాధ్యాయుల హక్కులకు భంగం కలగకుండా వుండేందుకు పిఎఫ్ మాత్రమే ప్రామాణికం కాదని గతంలో కోర్టు ఇచ్చిన తీర్పుకు పెడార్థాలు తీసి తమ స్వార్థం కోసం ఇబ్బడి ముబ్బడిగా బోగస్ ఓట్లను ఎన్‌రోల్‌మెంట్ చేశారన్నారు. తమకున్న అధికారంతో బడ్జెట్ ప్రైవేటు స్కూళ్లను ఒత్తిడి చేసి మరీ ఎన్‌రోల్ చేశారన్నారు. కానీ అదేతీరులో అర్హత లేని బోగస్ ఓట్లను ఎన్‌రోల్ చేస్తే దాని బాధ్యత పూర్తిగా సర్వీస్ సర్టిఫికెట్ మీద సంతకం చేసిన ఆ పాఠశాల హెడ్ మరియు కౌంటర్ సంతకం చేసిన అధికారిది పూర్తి బాధ్యత అని వారి మీద ఆర్‌పి యాక్ట్ 1950 ప్రకారం పీనల్ చర్యలు తీసుకోబడతాయని స్పష్టంగా వ్రాయబడిందన్నారు. ఓటరు అర్హతను నిర్ధారించాలంటే తారుమారు చేయడానికి వీలులేని రుజువులు అనగా ఉదాహరణకు స్కూల్ పేరు మీద ఉన్న బ్యాంక్ అకౌంట్ నుండి గత మూడు సంవత్సరాలుగా ఆ టీచర్ అకౌంట్‌కు ప్రతి నెలా జీతం జమ చేయబడి వుంది. ఆ అకౌంట్ స్టేట్‌మెంట్‌ను సబ్‌మీట్ చేయాలి, పిఎఫ్ ఉన్న వారు పిఎఫ్ స్టేట్‌మెంట్‌ను సబ్‌మీట్ చేయవచ్చు. ఇలాంటి రుజువులు వున్న వాళ్లు మాత్రమే అర్హులన్నారు. ఇలాంటి రుజువులు ఏవి చూడకుండా ఆ పాఠశాల హెడ్‌గానీ, డిఇఒ అధికారి గాని సంతకం చేయడం అనేది కోర్టు దిక్కార చర్య కిందకు వస్తుంది. మరియు ఆర్‌పి యాక్ట్ 1950 ప్రకారం పీనల్ చర్యలకు బాధ్యులు అవుతారని డాక్టర్ చామల అనిల్‌వెంకటప్రసాద్‌రెడ్డి తెలిపారు.


అనిల్‌వెంకట ప్రసాద్‌రెడ్డి

**బడ్జెట్ ప్రైవేటు స్కూల్స్ :** మన సమాజంలో ఉన్నత ప్రమాణాలు కలిగిన విద్యను అందించడంలో బడ్జెట్ ప్రైవేటు స్కూల్స్ పాత్ర మరువలేనిది. అరకొర లాభాలతో తక్కువ ఫీజులతో దిగువ మధ్యతరగతి కుటుంబాలకు అందుబాటులో వుండి, వారి సామాజిక ఆర్థిక ప్రగతికి నిరంతరం శ్రమిస్తూనే వున్నాయని ఆయన పేర్కొన్నారు. అలాంటి బడ్జెట్ ప్రైవేటు స్కూల్స్ నడ్డి విరుస్తూ రెన్యువల్ కాలప రిమితిని 10 సంవత్సరాల నుండి 3 సంవ త్సరా లకు తగ్గించి మామూలు టారిఫ్‌లో వున్న ఎలక్ట్రిసిటీ బిల్లులను కమర్షి యల్ టారిఫ్‌లోకి తీసుకువచ్చి ఇబ్బంది పెట్టడమే కాకుండా వాళ్లే సృష్టించిన సమస్యను వాళ్లే పరిష్కరిస్తామని అదొక తాయిలంగా చూపి వాళ్ల ఓట్లకు గాలం వేస్తున్నారని డాక్టర్ చామల అనిల్‌వెంకటప్రసాద్‌రెడ్డి పేర్కొ న్నారు. అర్హత లేకున్నా సర్వీస్ సర్టిఫికెట్ పొందిన వారు, సు ప్రీంకోర్టు తీర్పు కావచ్చు జిఒ నెంబర్-1 ద్వారా కావచ్చు, వాళ్లకు సంక్రమించే హక్కుల కోసం, వ్యక్తిగతంగా కోర్టుకెళితే, తద్వారా భవిష్యత్తులో వచ్చే ఆర్థిక భారాలను, బడ్జెట్ ప్రైవేటు స్కూల్స్ తట్టుకోగలవా ఇలాంటి సమాచారాన్ని దాచిపెట్టి తమ స్వార్థం కోసం బడ్జెట్ ప్రైవేటు స్కూల్స్‌ను బలిపెడుతున్నారా అని డాక్టర్ చామల అనిల్ వెంకటప్రసాద్‌రెడ్డి ప్రశ్నించారు. బడ్జెట్ ప్రైవేటు స్కూల్స్ ద్వారా నైనా దిగువ, మధ్యతరగతి ప్రజలకు నాణ్యతతో కూడిన విద్య అందకుండా బలి పెడుతున్నారని, బడ్జెట్ ప్రైవేటు స్కూల్ బడ్జెట్ ప్రైవేటు స్కూళ్ల టీచర్ల వ్యథలు తీరేదెలా అని టీచర్ ఎంఎల్‌సి డాక్టర్ చామల అనిల్ వెంకటప్రసాద్‌రెడ్డి పేర్కొంటున్నారు.

# తాడిపత్రిలో అసత్య ప్రచారాన్ని అడ్డుకోండి

### - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంగంరెడ్డి అంకాల్‌రెడ్డి

తాడిపత్రి, నవంబర్ 27 ప్రభాతవార్త
తాడిపత్రి లో గత రెండు రోజుల నుంచి కాక రేపుతున్న అన్యమత ప్రచారం విషయంపై పోలీసులు క్రైస్తవ సంఘాలకు శాంతి ర్యాలీకి పోలీస్ బందోబస్తు సైతం ఇచ్చి అనుమతి ఇవడంపై హిందుత్వ సంఘాలకు అనుమతి ఇవ్వకపోవడంపై ముందస్తు జరిపిన అక్రమ అరెస్టులపై తాడిపత్రి సబ్ డివిజన పోలీసు అధికారులు వ్యవహరించిన తీరును పరిషత్ నాయ కులుపై నమోదు చేసిన అక్రమకేసులు గురించి , క్రైస్తవ పాస్టర్లపై ఫిర్యాదు చేసినా కూడా వారిపై కేసు నమోదు చేయకపోవడంపై బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంకాల్‌రెడ్డి ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా ఏఎస్పీ కువినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాడిపత్రి పట్టణంలో వందేమాతర ప్రచారాన్ని అడ్డుకున్నటువంటి హిందువులప అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని, అనుమతి లేకుండా కూడా క్రైస్తవులకు ర్యాలీలు చేయడానికి స్థానిక పోలీసులు సహకరిస్తున్నారని,మత ప్రచారానికి కారణం ఏమిటి వ్యక్తులపై కేసులను నమోదు చేయాలని వారు కోరారు. అందుకు ఏఎస్పి మత ప్రచారాన్ని కారణమైన టువంటి వారికి కూడా కేసులు నమోదు చేస్తామని తెలిపారు. బిజెపి జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు మాట్లాడుతూ అన్యమత ప్రచారాలను ఎక్కడికి అక్కడ ఖచ్చితంగా అడ్డుకుంటామని తెలిపారు. లేని పక్షంలో జాతీయ వాదశక్తులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిరంజీవిరెడ్డి, రాజంపేట జిల్లా ఇన్‌చార్జి వెంకటేశ్వర్‌రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు సింగరి లక్ష్మీ నారాయణ, సూర్యప్రకాస్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ కన్వీనర్ పోతుల గంగాధర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


ఏఎస్పీకు వినతి పత్రం అందిస్తున్న బిజెపి నాయకులు

# మున్సిపల్ కాలేజీ మైదానంలో శ్రీరక్ష ఫౌండేషన్‌చే గ్రావెల్ బెడ్డింగ్ పనులు

బళ్లారి, నవంబర్27, ప్రభాతవార్త ; నగరంలోని మున్సిపల్ కాలేజీ మైదానంలో శ్రీరక్షా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎర్రమట్టి గరుసు నింపి చదును చేసే కార్యాన్ని చేపట్టినట్లు అధినేత రావూరు సునీల్ తెలిపారు. ఇటీవలి కాలంలో మున్సిపల్ కాలేజీ మైదానంలో గుంతలు పడి క్రీడాకారులకు, వాయువిహారం చేసే సార్వజనికులకు సంచారానికి ఇబ్బందిగా ఉండడంతో తమ ఫౌండేషన్ తరపున ఈ కార్యాన్ని చేపట్టినట్లు రావూరు సునీల్ తెలిపారు. నగరంలో ఆటవిడుపు కోసం క్రికెట్, షటిల్‌బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్ తదితర క్రీడలు ఆడేందుకు వందలాది మంది విద్యార్థులు, యువకులు ఈ క్రీడా మైదానంలో దిననిత్యం పాల్గొం టున్నారని, ఇటీవల కురిసిన వర్షాలకు మైదానంలో గుంతలు పడి ప్రమాదకరంగా ఉండడంతో తాము సొంత ఖర్చుతో ఈ చర్యను చేపట్టినట్లు, పది ఎకరాల విస్తీర్ణం గల మున్సిపల్ కాలేజీ మైదానంలో ముళ్ల చెట్లు, రాళ్లు, రప్పలు చేరడంతో తాము వాటిని తొలగించి చక్కటి మైదానాన్ని రూపొందిస్తున్నామని, ఈ మైదానంలో వివిధ సభలు, సమావేశాలు జరిగేందుకు అవకాశం ఇవ్వరాదని, ఎగ్జిబిషన్ తదితర వస్తు విక్రయశాలలకు అనుమతి ఇవ్వకూడదని, కేవలం విద్యార్థులు, యువకులు క్రీడల్లో పాల్గొనేందుకు మాత్రమే మైదానం ఉపయోగించేలా పీయూ కాలేజీ యాజమాన్యం చర్యలు తీసుకోవాలని రావూరు సునీల్ యాజ మాన్యానికి విజ్ఞప్తి చేశారు. ఇకనైనా కాలేజీ మేనేజ్‌మెంట్ వారు చక్కగా నిర్వహిం చాలని విజ్ఞప్తి చేశారు. మూడు రోజులపాటు మూడు జేసీలు, నాలుగు ట్రాక్టర్‌లు, రెండు రోలర్‌ల ద్వారా మైదానాన్ని విస్తారంగా ఒకే ఎత్తులో చదును చేస్తున్నట్లు, 500కు పైగా టిప్పర్‌లతో ఎర్రమట్టిని మైదానం నిండా పరిచి రోలర్‌లతో మైదా నాన్ని తీర్చిదిద్దినట్లు తెలిపా రు. ఈ సందర్భంలో మున్సిపల్ కాలేజీ పాలక మండలి కోశాధి కారి సొంతగి రిధర్, రావూరు సునీల్ కార్యాన్ని అభినందిం చారు. ఈ సందర్భ ంలో శేఖర్, కోలాచలం శంకర్, జాఫర్, చంద్రశేఖర్, మహబూబ్‌బాషా, రాజాచం ద్ర, రాఘవేంద్ర, వీరేష్, నయిం బాషా, బాలచంద్ర, డా.ఈసూ ఫ్ తదితరులు పాల్గొన్నారు.


మున్సిపల్ కాలేజీ మైదానం చదునుచేసే కార్యాన్ని చేపట్టిన శ్రీ రక్షాఫౌండేషన్ అధినేత రావూరు సునీల్

# బళ్లారి రోడ్ల రిపేరీకై సంతకాల సేకరణ

బళ్లారి, నవంబర్27, ప్రభాతవార్త ; నగరంలోని వివిధ రోడ్లను బాగు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 29వ తేదీన ప్రతిఘటన జరపనున్నట్లు, ఇందులో భాగంగా సార్వజనికుల నుంచి సంతకాల సేకరణ ఉద్యమాన్ని ప్రారంభించినట్లు బళ్లారి నాగరిక పోరాటసమితి తెలిపింది. మూడు, నాలుగు రోజులుగా నగరంలోని వివిధ ప్రాంతాల్లో తమ సమితి ఆధ్వర్యంలో సార్వజనికుల నుంచి సంతకాలు సేకరిస్తున్నట్లు, ఈనెల 29వ తేదీన ప్రతిఘటన చేపట్టి బళ్లారి మహానగరపాలికెకు, జిల్లా యంత్రాంగానికి వినతి పత్రాలు అందజేయడం జరుగుతుందని, నగరంలో పాడైపోయిన డ్రెయినేజీ వ్యవస్థ కారణంగా తాగునీటి కుళాయిల్లో మురుగునీరు కలిసి వస్తున్నదని, దీంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. మరొకవైపు భారీ వాహనాల సంచారంతో నగరంలో ప్రమాదాలు జరుగుతున్నాయని, ఈ కారణంగా స్కూలు పిల్లల సంచారానికి తీవ్ర ఇబ్బందిగా ఉన్నదని తెలిపారు. నగరంలో సుధాక్రాస్ పై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం జరగాల్సి ఉన్నదని, అయితే ఇంతవరకు నిర్మాణం చేపట్టకపోవడంతో సార్వజనికుల రాకపోకలకు తీవ్ర విఘాతం కలుగుతున్నదని, ఎంతో సమయం వృథా అవుతున్నదని చెప్పారు. నగరపా లికె యంత్రాంగం వారు ఎటువంటి అభివృద్ధి పనులు చేయడంలేదని తెలిపిన ఆయన, నగరంలో వివిధ రోడ్లలో గుంతలు పడి సార్వజనికుల సంచారానికి సంకట ప్రాయమయ్యిందన్నారు. ఈ నేపథ్యంలో తాము ఈ పోరాటం చేపట్టినట్లు చెప్పారు. సమితి సంచాలకుడు సోమశేఖర్‌గౌడ, మంజుల, నరసన్న, ప్రముత్యు జసాబ్, శాంత, నాగరత్న, శ్యామ సుందర్ తదితరులు పాల్గొన్నారు.


నగరంలో రోడ్ల రిపేరీ చేయాలంటూ బళ్లారి నాగరిక పోరాటసమితి ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్న దృశ్యం

# ఆలూరు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మినరల్‌వాటర్ ప్లాంట్ ప్రారంభం


వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

యల్లనూరు, నవంబర్ 27 ప్రభాతవార్త
మండలంలోని మేడికుర్తి గ్రా మంలో ఆలూరు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మిన రల్ వాటర్‌ప్లాంట్‌ను ఆదివారం శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ప్రారంభించారు. ఇం దులో భాగంగా ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, రాష్ట్ర విద్యా సల హాదారు ఆలూరు సాంబశివారెడ్డి తమ సొంత నిధులతో ఈ మినరల్ వాటర్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. ఈ మినరల్ వాటర్‌ప్లాంట్‌ను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో మేడికుర్తి గ్రామ సర్పంచు ప్రభాకర్‌రెడ్డి, సూర్యనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వైద్యశిబిరానికి అనూహ్య స్పందన

యాడికి, నవంబర్ 27 ప్రభాతవార్త
మండల కేంద్రంలోని మార్కండేయస్వామి ఆలయంలో ఆదివారం అనంతపురంకు చెందిన కృష్ణ న్యూరో మైండ్ అండ్ డెంటల్ ఆసుపత్రి సౌజన్యంతో స్థానిక చేనేత కార్మికుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి అనూహ్య స్పందన వచ్చింది. నరాలు, మానసిక వ్యాధి నిపుణులు గురువం శీకృష్ణ, ప్రత్యేక వైద్యనిపుణులు అరుణ, వైద్యసిబ్బంది ఆధ్వర్యంలో వైద్యశిబి రానికి పెద్దసంఖ్యలో హాజ రైనట్లు నిర్వాహకులు గురుప్రసాద్, జానపాటి గురుమూర్తి (స్వామి), కాలువ శ్రీనివాసులు, వెంకటరాముడు, ఫణి, రమేష్, రాజు తెలిపారు. ఇందులో భాగంగా 104 మంది వైద్యపరీక్షలు చేయిం చుకున్నారు. వీరిలో అవసరమైన వారికి మందులు పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.


పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

## ప్రమాదవశాత్తు నీటికుంటలో పడి చిన్నారి మృతి

పుట్లూరు, నవంబర్ 27 ప్రభాతవార్త
ప్రమాదవశాత్తు నీటికుంటలో పడి మధుకీర్తన అనే చిన్నారి మృతి చెందిన సంఘటన మండలంలోని కోమటికుంట్ల గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా వున్నాయి. కోమటికుంట్ల గ్రామానికి చెందిన మధుభూ పతికర్ణ, లక్ష్మీదేవి దంపతులకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు వున్నారు. వీరిలో పెద్దకుమార్తె తన అమ్మమ్మతో పాటు పశువులు మేపుకోవడానికి తన మేనమామ కుమార్తె వేదవతితో కలిసి కోమటికుంట్ల గ్రామ శివారులోని నీటికుంట వద్దకు వెళ్లారు. మధుకీర్తన, వేదవతి కలిసి నీటి కుంటలో ఆడుకుంటుండగా మధుకీర్తన నీటిలోపలికి వెళ్లి బయటకు రాకపోవడంతో వేదవతి గట్టిగా కేకలు వేయడంతో మధుకీర్తన అమ్మమ్మ మధుభూపతికర్ణకు ఫోన్ చేసి విషయం తెలియచేసింది. దీంతో వారు నీటి కుంట వద్దకు వచ్చి మధుకీర్తనను బయటకు తీసుకొచ్చి చూడగా అప్పటికే మృతి చెందిందన్నారు. అందిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.


మృతి చెందిన మధుకీర్తన

# క్షీర విప్లవంలో డాక్టర్ వర్గీస్ కురియన్ పాత్ర అపారం

### - జాతీయ పాల దినోత్సవ ఆచరణ కార్యక్రమంలో వీరశేఖర్‌రెడ్డి

బళ్లారి, నవంబర్27, ప్రభాతవార్త ; ప్రపంచంలో పాల ఉత్పాదనలో భారతదేశం రెండోస్థానం దక్కేందుకు డాక్టర్ వర్గీస్ కురియన్ కారణమని, అతడు అందించిన సేవలు అపారమైనవని క్షీరవిప్లవం పితామహుడిగా ఘనత ఉన్నదని రాయచూరు-బళ్లారి-కొప్పళ-విజయనగర జిల్లాల పాలసమాఖ్య (కేఎంఎఫ్) డైరెక్టర్ వీరశేఖర్‌రెడ్డి తెలిపారు. జిల్లా ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన డాక్టర్ వర్గీస్ కురియన్ జన్మదినోత్సవం సందర్భంగా జాతీయ పాల దినాచరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రతిఒక్కరి జీవనంలో పాలు, పాల ఉత్పత్తుల వినియోగం తప్పనిసరి అయ్యిందని, పాల ఉత్పత్తుల ప్రాధాన్యతను వివరించారు. వర్గీస్ కురియన్ అందించిన సేవలు పరిగణించి ఆయన జన్మదినంనాడు జాతీయ పాల దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా జరుపుతున్నట్లు, ఈ నేపథ్యంలో బళ్లారిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పాల ద్వారా లభించే పోషకాంశాలు ఆరోగ్యానికి పాల నుంచి కలిగే ప్రయోజనాల గురించి ప్రతిఒక్కరు తెలుసుకోవాలని చెప్పారు. బళ్లారి కేఎంఎఫ్ డిప్యూటీ మేనేజర్ ఎస్.వెంకటేష్‌గౌడ, జిల్లా ఆస్పత్రి వైద్యాధికారులు డా.విశ్వనాథ్, ఆర్‌ఎంఒ డా.ఉదయ్‌శంకర్, పాథాలజిస్ట్ రాజేశ్వరి, కేఎంఎఫ్ అధికారులు ఐఎన్ మురళీధర్, సీఎన్ మంజునాథ్, బాబు తదితరులు పాల్గొన్నారు.


జాతీయ పాల దినోత్సవం ఆచరణ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న కేఎంఎఫ్ డైరెక్టర్ వీరశేఖర్‌రెడ్డి

## ప్రారంభమైన శ్రీవారి పవిత్రోత్సవాలు

తాడిపత్రిఅర్బన్,
నవంబర్ 27 ప్రభాతవార్త
పట్టణంలోని పురాతన ఆలయ మైన శ్రీచింతల వేంకటరమణ స్వా మి దేవస్థానంలో స్వామివారి పవిత్రోత్సవాలు ఆదివారం నుండి ఘ నంగా ప్రారంభమయ్యాయి. ఇం దులో భాగంగా ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు మురళీ స్వామి ఆధ్వర్యంలలో విష్వక్సేనారాధన, మృత్సంగ్రహణము, అంకురార్పణము, అంకురార్పణ హోమము, ఆదివా స హోమము, రక్షాబంధనము, పూర్ణాహుతి, తదితర పూజా కార్య క్రమాలు ని ర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి పూజల్లో పాల్గొన్నారు. అ నంతరం హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్య క్ర మంలో ఆలయ కమిటీచైర్మన్ బాణా నాగేశ్వర్‌రెడ్డి, ఇఒ సుబ్రమణ్యం, కమిటీ సభ్యులు నాగిశెట్టి సంజన్న, భూమా హరి, కనకాద్రి లక్ష్మీదేవి, మద్యాల లత, మల్లెల నారాయణమ్మ, సందేపాకుల రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.


పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

# ఖబడ్దార్ తోపుదుర్తి చందు


మాట్లాడుతున్న టిడిపి నాయకులు

పుట్లూరు, నవంబర్ 27 ప్రభాతవార్త
తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్‌పై అసభ్యకరంగా మాట్లాడితే ఖబడ్దార్ తోపుదుర్తి చందు అంటూ మండల టిడిపి నాయకులు హెచ్చరించారు. మండలంలోని ఏ.కొండాపురం గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల టిడిపి నాయకులు మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్, పరిటాల కుటుంబం గురించి మరొక్కసారి మాట్లాడితే జిల్లాలో నిన్ను తిరగనివ్వమన్నారు. పరిటాల రవి బ్రతికున్నప్పుడు మీరు ఎక్కడ దాక్కున్నారో గుర్తుపెట్టుకో చందూ అన్నారు. పరిటాల రవీంద్ర మృతి చెందాక దౌర్జన్యాలు చేసి బ్రతికారని ఇప్పటికైనా పోలీసు అధికారులు స్పందించి తోపుదుర్తి చందును 307 సెక్షన్ కింద అరెస్ట్ చేసి శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి సుదర్శన్‌నాయుడు, టిడిపి మండల కన్వీనర్ బాలరంగయ్య, ఐటిడిపి రాష్ట్ర కార్యదర్శి విజయ్‌కుమార్‌నాయుడు, నాయ కులు రవిచంద్రనాయుడు, రామసుబ్బయ్య, సోమశేఖర్‌నాయుడు, శ్రీనివాసు లురెడ్డి, గోవర్ధన్‌రాజు, రామాంజినేయులు, ఆదినారాయణరెడ్డి, పెద్దయ్య, రామానాయుడు, ప్రసాద్, ఓబులేసు, యేసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రామేశ్వర దేవస్థాన ఆదాయానికి అర్చకుల శఠగోపం

### - కౌలు బకాయిలు రూ.3.42 లక్షలు - అర్చకులు కౌలుదారులే కానీ భూముల అనుభవందారులు కాదు - అనువంశిక అర్చకులు కారు - అభివృద్ధికి అర్చకుల అడ్డుకట్ట

విడపనకల్లు, నవంబర్ 27 ప్రభాతవార్త
మండలంలోని పాల్తూరు గ్రామంలోని రామలింగేశ్వరస్వామి దేవస్థాన ఆదాయానికి అర్చకులు శఠగోపం పెడుతున్నారు. దేవస్థానానికి చెందిన భూములను అర్చకులు కౌలుకు తీసుకున్నారు. కౌలు మొత్తం 3.42 లక్షలు చెల్లించలేదు. కారు చౌకగా అర్చకులు లీజు చెల్లిస్తున్నారు. ఎకరా భూమికి అర్చకులు 4 వేల రూపాయలలోపు చెల్లిస్తున్నారు. అయితే ఆలయ అర్చకులు ఈ భూములను తిరిగి ఎకరా 35 వేల రూపాయలకు కౌలుకు ఇచ్చుకుని తద్వారా హెచ్చు లబ్ది పొందుతున్నారని ఆలయ దేవస్థానం కమిటీ ఆరోపిస్తోంది. గత నాలుగు సంవత్సరాలుగా కౌలు మొత్తాలు అర్చకులు చెల్లించలేదు. బకాయిలు భారీ ఎత్తున పేరుకపోయాయి. బకాయి చెల్లింపుల విషయంలో అటు అధికారులు, ఇటు సిబ్బంది దృష్టికి పెట్టడంలేదు. దేవస్థాన కమిటీ వారు అక్టోబర్ నెలలో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఐదు మంది కమిటీ సభ్యులు పాల్గొన్న ఈ సమావేశంలో అర్చకుల నుండి తక్షణం బకాయి వసూళ్లు చేయాలన్నారు. భూములను బహిరంగ మార్కెట్‌లో కౌలు వేలం పాటలు నిర్వహించాలని కోరుతూ ఏకగ్రీవ తీర్మాణం చేశారు. అయితే ఆలయ అర్చకులు భూములు తమకే కేటాయించాలని కోరుతూ దేవాదాయశాఖ ధర్మదాయశాఖ కమీషనర్‌ను గతంలో ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో 31 11 65 82 018 తేదీ 9-11-2020 సర్క్యులర్ తమకు అనుకూలంగా తెచ్చుకున్నారు. అయితే బకాయిలు చెల్లించకపోయిన సబ్ లీజుకు ఇచ్చిన వారికే కేటాయించాలని ఆ సర్క్యులర్‌లో ఎక్కడా పేర్కొనలేదు. ఇటీవల ధార్మిక పరిషత్తును రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దేవస్థానానికి చెందిన స్థలాలు, భూముల విషయాల్లో లీజు నిర్ధారణ కొనసాగింపు, రద్దు అధికారులను ప్రభుత్వం ధార్మిక పరిషత్తుకు అప్పగించారు. ధార్మిక పరిషత్ చైర్మన్ దేవాదాయశాఖమాత్యులు, కమిటీ సభ్యులు దేవాదాయశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ, సహా దేవాదాయ కమీషనర్ సభ్యులుగా వుంటారు. దీంతో అర్చకులకు ఇచ్చిన సర్క్యులర్ విషయంలో హక్కులు వుండవు. సంపూర్ణ అధికారాలు పరిషత్‌వే. కావునా భూముల లీజు మొత్తం పెంచాలి, అలాగే బహిరంగవేలం పద్దతిలో దక్కించుకోవాలి. బకాయి వున్న లీజు మొత్తాలను తక్షణం చెల్లించకపోవడంతో వారికి వేలం పాటలో పాల్గొనే అర్హత లేదని కమిటీ పేర్కొంది. ఆలయ ఆదాయానికి అర్చకులే గండి కొడుతున్నారని తక్షణం బహిరంగవేలం పాటలు నిర్వహించాలని కమిటీ ఏకగ్రీవ తీర్మానం చేసి ఉన్నతాధికారులకు పంపించారు.

**ఆలయ ఇఒ రమేష్‌బాబు వివరణ :** గతంలో ఆలయ కమిటీ సభ్యుల మేరకు చర్యలు తీసుకుంటామని అయితే దేవాదాయ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు దేవస్థాన భూమి స్వాధీనం కోసం ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## కబడ్డీ పోటీల్లో మెరిసిన తాడిపత్రి ఆణిముత్యాలు

తాడిపత్రిఅర్బన్,
నవంబర్ 27 ప్రభాతవార్త
బత్తలపల్లిలో జరిగిన కబడ్డీ పోటీల్లో తాడిపత్రి పట్టణంలోని శ్రీసాయి చైతన్య స్కూల్‌కు చెందిన విద్యార్థులు బి.గౌతమి, సౌజన్యలు ప్రతిభ చూపి రా ష్ట్రస్థాయికి ఎంపికై నట్లు పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మీనరసింహ పేర్కొన్నారు. వీరు ఎంపిక కావడం పట్ల పాఠశాల యాజమాన్యం ఆనందం వ్యక్తం చేస్తూ వారికి విద్యాపరంగా ఎన్ని ఇబ్బందులు వున్నా తమ పాఠశాల తరుపున రాణించేందుకు విద్యపరంగా, క్రీడాపరంగా ఆదుకుంటామన్నారు. కార్య క్ర మానికి ఎంఇఒ నాగరాజు ముఖ్యఅతిథిగా హాజరు కావడం సంతోషంగా వుందన్నారు. ప్రతిభ చూపిన విదార్థులకు ఎంఇఒ చేతుల మీదుగా బహుమతులు అందచేశారు. విద్యార్థులు మున్ముందు కబడ్డీలో మరింత మెరుగ్గా రాణిస్తూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఈ సందర్భంగా ఎంఇఒ ఆకా ంక్షిం చారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఎంఇఒకు పాఠశాల కరస్పాం డెంట్ లక్ష్మీనరసింహ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.


ప్రతిభ చూపిన విద్యార్థులతో ఎంఇఒ నాగరాజు

